క్లుప్తంగా

శ్రీవారి హుండీలో చోరీ చేసిన వ్యక్తికి జైలు

తిరుపతి లీగల్: తిరుమల శ్రీవారి హుండీలో సొమ్మును అపహరించిన కేసులో కర్నూలు జిల్లా, కోసిగి మండలం, జంపాపురానికి చెందిన జీ.రామకృష్ణ అలియాస్ ఆనంద్‌కు రెండు నెలల జైలు శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు గురువారం తీర్పు చెప్పారు. గత నెల 15వ తేదీ తిరుమల శ్రీవారి ఆలయంలోని కొత్త హుండీలో నిందితుడు రామకృష్ణ రూ.5,600 అపహరించాడు. సీసీ కెమెరాల ద్వారా గుర్తించిన సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకున్నారు. టీటీడీ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ మహేష్ తిరుమల ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితుడు రామకృష్ణను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా.. న్యాయమూర్తి అతనికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 16 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 75,594 మంది స్వామివారిని దర్శించుకోగా.. 26,213 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.69 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా, దర్శన టికెట్లు లేని భక్తులకు 15 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

గడపగడపలో ఆప్యాయత

వెంకటగిరి రూరల్: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనతో గడప గడపలోనూ తమకు ఆప్యాయత లభిస్తుందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 18వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ప్రజలు నేదురుమల్లికి అపూర్వ ఆప్యాయత చూపుతూ పూలు చల్లుతూ, వీరతిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన దేశంలో ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. ఈ కౌన్సిలర్‌లు వై విజయలక్ష్మి, ఎస్‌కే వహీదా, మున్సిపల్ వైస్ చైర్మన్ సీహెచ్ ఉమామహేశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, నాయకులు కె బ్రహ్మయ్య, పీ రామారావు, సీహెచ్ మురళీకృష్ణ, జే కామాక్షి, ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షుడు హరీష్, కౌన్సిలర్లు ఏ శ్రీనివాసులురెడ్డి, ఎస్ గోపాలకృష్ణ, కె కళ్యాణి, నేతలు కె సతీష్‌కుమార్, యస్దానీబాషా, తదితరులు పాల్గొన్నారు.



సైదాపురం: బుక్‌లెట్‌ను అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ఇంటింటికీ సంక్షేమ పాలన

సైదాపురం: గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని కొమ్మిపాడు, లింగనపాళెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా నేదురుమల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్ , సర్పంచ్ పీ స్రవంతి, నేతలు డీ శంకర్‌రాజు, వీ ప్రభాకర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, మాల కొండారెడ్డి, పీ నారాయణరెడ్డి, ఎం సుబ్బరాజు, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అరణియార్ టూరిజం పనులు వేగవంతం



పిచ్చాటూరు అరణియార్ వద్ద టూరిజం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, తుడా వీసీ హరికృష్ణ

పిచ్చాటూరు: అరణియార్ టూరిజం పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా వీసీ హరికృష్ణ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. గురువారం మధ్యాహ్నం అరణియార్ వద్ద తుడా నిధులు రూ.1.82 కోట్లతో చేపడుతున్న మొదటి విడత టూరిజం పనులను ఎమ్మెల్యే, తుడా వీసీ, ఇరిగేషన్ ఈఈ మదనగోపాల్ పరిశీలించారు. మొదటి విడతలో 1.89 ఎకరాల్లో చేపడుతున్న వ్యూటవర్, బోటింగ్ జట్టీ, 4 బోట్లు, చిల్డ్రన్స్ పార్క్, మరుగుదొడ్లు, రేటైనింగ్ వాల్ పనులు పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని వీసీ హరికృష్ణ ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

రెండో దశ పనులకు ప్రతిపాదనలివ్వండి

రెండవ దశలో చేపట్టనున్న పనులకు ప్రతిపాదనలు ఇస్తే నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తుడా వీసీ హరికృష్ణ తెలిపారు. రెండో దశలో 0.81 ఎకరాల్లో రూ.3 కోట్లకు ఎంట్రన్స్ ప్లాజా, ఫుడ్ కోర్ట్, కాటేజీలు నిర్మాణం, వెహికల్ పార్కింగ్ ఏరియా, గార్డెన్, లాండ్ స్కేపింగ్, ఫౌంటైన్ పనులు చేపట్టడానికి ప్రతిపాదించామని ఈఈ మదనగోపాల్ తెలిపారు. ఈ పనులకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో తుడా కార్యాలయానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని ఇరిగేషన్ ఈఈ వెల్లడించారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: ప్రభుత్వ గ్రాంట్ సహకారంతో తిరుపతి నిర్వహిస్తున్న రాస్ ఏఎన్‌ఎం, ఎంపీహెచ్ డబ్ల్యూ శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్ల కాలపరిమితి గల ఈ కోర్సుల్లో ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 31 నాటికి 17–30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థినులకు 5 ఏళ్లు సడలింపు ఉంటుందని తెలిపారు. ఇక్కడ చేరిన వారికి ఉచిత విద్య, వసతి లభించడంతో పాటు నెలకు రూ.500 ఉపకార వేతనం ఇస్తామన్నారు. చిత్తూరు, అనంతపురం జిల్లాలకు సంబంధించిన అభ్యర్థినులు మాత్రం ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. టెన్త్, ఇంటర్ మార్కుల జాబితా, టీసీ, కుల, స్థానికీకరణతో పాటు నాలుగో తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్, అధార్ కార్డు, 8 పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులు సెప్టెంబర్ 30వ తేదీలోపు ది ప్రిన్సిపల్, రాస్ ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, కేరాఫ్ రాస్ సేవా నిలయం, ఎయిర్ బైపాస్ రోడ్డు, తిరుపతి–517501 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

రేణిగుంట: మండలంలోని కొత్తపాళెం గ్రామంలో రాజ్‌కుమార్ అనే వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచిన 2,620 కిలోల బరువున్న 56 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. నిందితుడు పరారీలు ఉన్నాడు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని గాజులమండ్యం పోలీసులకు అప్పగించారు. సీఎస్ డీటీ తిరుమలేశ్వరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ధర్మారెడ్డి తెలిపారు.



తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.60,800
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,460

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.72,300
రిటైల్ వెండి గ్రాము	రూ.74.30

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



నెమిలమిట్టఅగ్రహారంలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం పోలిరెడ్డిపాళెం సచివాలయం పరిధిలోని కృష్టాపురం, నెమిలమిట్టఅగ్రహారం, అక్కరపాక, పోలిరెడ్డిపాళెం, సూరపుఅగ్రహారం, గొల్లపాళెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి, ప్రజలకు వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు అమలు, మహిళ సాధికారత, రైతు సంక్షేమాన్ని చూసి రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి, మళ్లీ గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ డీ బాలచంద్రారెడ్డి, జెడ్పీటీసీ రమేష్, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, కన్నెమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటరత్నమ్మ, ఎన్ పద్మనాభరెడ్డి, సురేష్‌రెడ్డి, మునస్వామినాయుడు, భాస్కర్‌రెడ్డి, వెంకటరమణయ్య, గోపిరెడ్డి, బాబు, పురుషోత్తం, హరి, ప్రభాకర్‌రెడ్డి, జాకీర్, మస్తాన్ పాల్గొన్నారు.

ఆడిటోరియం నిర్మాణానికి సహకరిస్తాం



చిల్లకూరు: నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వుల కాపీని ఇస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు: మండలంలోని చింతవరం జెడ్పీ హైస్కూలులో ఆడిటోరియం నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. చింతవరం ఉన్నత పాఠశాలలో గురువారం పీహెచ్‌సీ వైద్యులతో కలసి పిల్లలకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన రూ.11 లక్షల నిధులను ఎమ్మెల్యే కోట కింద మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ సభ్యురాలు పీ మాధవి మాట్లాడుతూ పాఠశాలలో ఆడిటోరియం నిర్మాణానికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, సర్పంచ్ జే సుగుణమ్మ, పీహెచ్‌సీ వైద్యులు పాల్‌జాన్సన్, హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం, నాయకులు డీ చిరంజీవిరెడ్డి, వీ మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతులు బాగున్నాయ్

చింతవరంలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ భవనంలో అన్ని వసతులు బాగున్నాయని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు.ఆస్పత్రి భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని గ్రామస్తులు ఇటీవల ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే నూతన భవనాన్ని ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించి నాణ్యతలో పొరపాట్లు ఉంటే కాంట్రాక్టర్లే రెండేళ్లపాటు భవన బాగోగులు చూసుకోవాలని, ఏదైనా ఇబ్బంది వస్తే తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు ఎమ్మెల్యే తెలిపారు.

పంట కాలువ పూడికతీత పనుల పరిశీలన

గూడూరురూరల్: పంటలకు నీరు సక్రమంగా సరఫరా చేసేందుకు పంట కాలువలను శుభ్రం చేయిస్తున్నామని, పర్మినెంట్‌గా రివిట్‌మెంట్‌కు ప్రతిపాదనలు పంపిస్తున్నామని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని ఐసీఎస్ రోడ్డులో ఉన్న నాయుడు కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట కాలువలు శుభ్రంగా ఉంటేనే నీటి పారుదల సక్రమంగా జరుగుతుందన్నారు. గూడూరులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు బీ విజయకుమార్, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

సీఎంఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఎమరాల్డ్స్ డైరెక్టర్లు

తిరుపతి ఎడ్యుకేషన్ : సీఎంఏ ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ విద్యాసంస్థ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని ఆ విద్యా సంస్థ డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో ఎస్.అభిజిత్‌కుమార్‌రెడ్డి 356, ఎం.వెంకటయాదవ్ 352, జె.శిరి 342, డి.హేమాద్రి 340, ఎస్ఎం.గాయత్రి 308, ఎస్.జోషితారెడ్డి 302, ఆర్.యశ్వంత్ 300 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ పరీక్షకు హాజరైన తమ విద్యార్థుల్లో 86.37 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు



మునిలక్ష్మి (ఫైల్)

ఏర్పేడు: మండలంలోని రాజులకండ్రిగ గ్రామంలో మహిళ అదృశ్యంపై గురువారం ఫిర్యాదు అందినట్టు ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపారు. సీఐ కథనం.. మండలంలోని రాజులకండ్రిగ గ్రామానికి చెందిన చంద్రయ్యశెట్టి పెద్ద కుమార్తె మునిలక్ష్మి (24) రేణిగుంటలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 8న కంపెనీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉంది. చంద్రయ్యశెట్టి తన భార్యతో కూలి పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి రాగా.. ఇంటి వద్ద పెద్ద కుమార్తె కనిపించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి ఆచూకీ తెలిసిన వారు 9440900729 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని సీఐ సూచించారు.

ఉపాధి నైపుణ్యాలపై అవగాహన

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా యూనివర్సిటీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వాధ్వాని ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నితన్ బాలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫార్మాస్యూటికల్ కోర్సులో ప్రాథమిక కమ్యూనికేషన్, వర్క్‌ప్లేస్ కమ్యూనికేషన్, ప్రవర్తన నైపుణ్యాలు, డిజిటల్ అక్షరాస్యత, వ్యవస్థాపక మనస్తత్వం, సృజనాత్మక ఆలోచన తదితర నైపుణ్యాలు ఉంటాయన్నారు. దాదాపు 150 మంది విద్యార్థులు ఈ కోర్సు కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాహీన్ బేగం, ప్రొఫెసర్ బి. శైలజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

13న వాలీబాల్ టోర్నమెంట్

చంద్రగిరి(తిరుపతి రూరల్): దక్షిణ భారతదేశంలో ఈశా ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 15వ గ్రామోత్సవంలో భాగంగా చంద్రగిరి మండలం, నరశింగాపురం గ్రామంలో 13న వాలీబాల్, 26న త్రోబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి ఉమేష్‌శర్మ తెలిపారు. నరశింగాపురం గ్రామంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు ఈ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక పంచాయతీ నుంచి ఎంతమంది క్రీడాకారులైన టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని, ప్రతి జట్టులో ఏడుగురు క్రీడాకారులు మ్యాచ్ ఆడవచ్చని చెప్పారు. క్రీడాకారులకు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, 14 సంవత్సరాలు నిండిన బాలబాలికలు మాత్రమే అర్హులన్నారు. ప్రతి ఒక్కరూ ముందుగానే తమ జట్టు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

రెండో ఘాట్ రోడ్డులో ప్రమాదం

తిరుమల : తిరుమల రెండో ఘాట్‌రోడ్డులో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రక్షణ గోడను ఢీకొన్న ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు.. రెండో ఘాట్ రోడ్డు మీదుగా తిరుమలకు వస్తున్న ఆర్టీసీ బస్సు రెండో మలుపువద్ద కారును తప్పించబోయి రక్షణగోడను ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు పది మంది భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. టీటీడీ ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అనంతరం బస్సును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

వ్యక్తి ఆత్మహత్య

పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన పురిణి బాలకృష్ణయ్య(55) కుటుంబ కలహాలతో గురువారం ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు.. బాలకృష్ణయ్య మేనకూరు సెజ్‌లోని ఓ పరిశ్రమలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా వ్యవహరించేవాడు. ఈ క్రమంలో బాలకృష్ణయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈవిషయంపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

భూసార పరీక్షలు తప్పనిసరి


- రైతు శిక్షణా శిబిరంలో సైంటిస్టుల సూచన
- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరైన రైతులు



రైతులతో అగ్రికల్చరల్ సైంటిస్టులు, జువారీ సంస్థ ప్రతినిధులు


తిరుపతి సిటీ: పంటల అధిక దిగుబడికి భూసార పరీక్షలు తప్పనిసరి అని జువారీ జైకిసాన్ ఫామ్ అబ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డాక్టర్ కేకే సింగ్ రైతులకు సూచించారు. గురువారం స్థానిక ఎన్‌జీరంగా వ్యవసాయ కళాశాల ప్రాంగణంలోని సెమినార్ హాల్‌లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, జువారీ జైకిసాన్ ఫామ్ అబ్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులకు రెండు రోజుల శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంపిక చేసిన 50 మంది రైతులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందే ఉపాయాలను రైతులకు వివరించామని తెలిపారు. అధునాతన సాగు పద్ధతుల పైన, డ్రోన్ స్ప్రే, అధునిక వ్యవసాయ పనిముట్ల వాడం వంటి అంశాలను ప్రధానంగా రైతులకు తెలియజేసినట్లు వెల్లడించారు. అనంతరం రెండు రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న రైతులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సీ.రమణ, జువారి అగ్రి డెవలప్‌మెంట్ ల్యాబ్ డీజీఎం డాక్టర్ బీ.సుధాకర్, సైంటిస్టులు డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డి పాల్గొన్నారు.

మెలకువలు నేర్చుకున్నాం



ఈ శిక్షణలో తక్కువ పెట్టుబడితో ఎలా అధిక దిగుబడిని సాధించాలనే విషయాన్ని తెలుసుకున్నాం. డ్రోన్ స్ప్రే సిస్టమ్ అవశ్యకత, నూతన వ్యవసాయ పనిముట్ల వాడకంపై శిక్షణ ఇచ్చారు. ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. – శంకరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నిజామాబాద్, తెలంగాణ


మందుల పిచికారీపై అవగాహన



శిక్షణ చాలా ఉపయోగకరంగా ఉంది. పంట సాగుకు ముందు భూమిని ఎలా సారవంతంగా ఉంచుకోవాలి, మందుల పిచకారీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అధునాతన వ్యవసాయ పనిముట్లపై శిక్షణ ఇచ్చారు.

– ఎంవీ.సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మైదుకూరు, వైఎస్సాఆర్ కడప జిల్లా

భూసారాన్ని బట్టే పంట సాగు



భూసార పరీక్షలపై పూర్తి అవగాహన లేకుండా ఉండేది. ప్రస్తుతం రైతు శిక్షణలో అధికారులు, సైంటిస్టులు మట్టి పరీక్షల అవశ్యకతను తెలియజేశారు. దీంతో సారాన్ని బట్టి ఏ పంట ఏ సీజన్‌లో వేయాలనే అంశాలు అర్థమయ్యాయి.

– చంద్రశేఖర్‌గౌడ్, మధు కిషోర్, పశ్చిమగోదావరి

క్లుప్తంగా

విద్యా సామగ్రి పంపిణీ

పెళ్లకూరు: తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూలు లో ట్రిపుల్ఐటీలో సీట్లు సాధించిన ఆ పాఠశాల విద్యార్థులకు గురువారం టీచర్లు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. 2022–23 విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో గణిత విభాగంలో వంద మార్కులు సాధించిన విద్యార్థులు భాగ్యశ్రీ, శ్రీనివాసులు, స్వప్నకు గణిత ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లురెడ్డి రూ.10 వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. హెచ్ఎం సుబ్రమణ్యం, రాజు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలను తొలగిస్తున్న షార్ అధికారులు

సూళ్లూరుపేట: మున్సిపాలిటీలో షార్‌కు చెందిన రోడ్లకిరువైపులా ఆక్రమణలను గురువారం అధికారులు తొలగించారు. కేఆర్పీ కాలనీ నుంచి రైల్వేస్టేషన్ వరకు ఆక్రమణలను తొలగించారు. షార్ వై జంక్షన్ నుంచి హోలీక్రాస్ సర్కిల్ వరకు శుక్రవారం ఉదయం 10 గంటల లోపు స్వచ్ఛందంగా రోడ్డుకిరువైపులా ఆక్రమణలను తొలగించుకోవాలని షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. లేకపోతే తామే ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు.

పంట నమోదు తప్పనిసరి

సూళ్లూరుపేటరూరల్: రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని ఏడీఏ అనిత తెలిపారు. సూళ్లూరుపేట మండల పరిషత్ కార్యాలంయలో తడ, సూళ్లూరుపేట మండలాల ఆర్బీకే సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ సాగు వివరాలను ఆయా ఆర్బీకే కేంద్రాల్లో సిబ్బంది నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణా అధికారి మహేష్, ఏఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

గూడూరురూరల్: తపాలా శాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు జీడీఎస్ పీజేసీఏ ఆధ్వర్యంలో గురువారం గూడూరులోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉద్యోగులు ధర్నా చేశారు. కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ జేమ్స్ రాజారావు, కోఆర్డినేటర్ హరీష్, కన్వీనర్ సీహెచ్ సుబ్బరామయ్య, కోకన్వీనర్లు జి.రాధాకృష్ణమూర్తి, జి.శ్రీనివాసులు, సురేష్, ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు శారద, నెల్లూరు జిల్లా విశ్రాంత అధ్యాపకుల సంఘం ఉపాధ్యక్షుడు పీవీఎస్.నారాయణరావు, పాల్గొన్నారు.

కొండరాళ్లతో పునాదులు వేస్తాం

కలువాయి: జగనన్న లేఅవుట్ కొండ ప్రాంతంలో ఉన్నందున ఇళ్లు నిర్మించుకునేందుకు పిల్లర్లు వేసే అవకాశం లేకపోవడంతో కొండరాళ్లతో పునాదులు వేసి, ఇళ్లు నిర్మించి ఇస్తామని హౌసింగ్ ఏఈ మహేష్ తెలిపారు. కలువాయి హౌసింగ్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సొంతంగా ఇళ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు కాంట్రాక్టర్ ద్వారా ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాగరాజు, ప్రవల్లిక పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

గూడూరురూరల్: మండలంలోని విందూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం. డీవీఎస్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పౌరశాస్త్ర అధ్యాపకులు ప్రవీణ్‌గురు ఈ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహుమతులను అందజేస్తామన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా సవరణ

సైదాపురం: ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ నాగినేని శ్రీనివాసులు బీఎల్వోలను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించడంలో బీఎల్వోల పాత్ర కీలకమన్నారు. ఒకే డోర్ నంబర్‌పై ఎక్కువ ఓటర్లు నమోదైనా లేదా దరఖాస్తులు వచ్చినా వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆరాధనోత్సవం



సైదాపురం: మండల కేంద్రంలో గురువారం వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ సందర్భంగా శ్రీభగవాన్ వెంకయ్యస్వామిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు, అగ్నిగుండ ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

• ఆల్తూరి ఉమా గౌరిది చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామం. ఈమెకు వివాహం కాక ముందు తండ్రి మృతి చెందాడు. అన్నదమ్ముల నుంచి ఆస్తి పంపకం జరిగినా, తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో దానిని విక్రయించుకునే వీలు లేక పోయింది. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఒక రోజులో తండ్రి మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందుకుని తన ఆస్తి దక్కించుకునే వీలు కలిగిందని సంతోషం వ్యక్తం చేస్తుంది.



• చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామానికి చెందిన వెంకటాచలం, నాగార్జున పెద్దలు మృతి చెందడంతో భూమిని తన పేరుపై మార్చుకునేందుకు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. పెద్దల మరణ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు అవసరమని చెప్పారు. మూడేళ్లుగా తిరుగుతున్నా పని కాలేదు. జగనన్న సురక్షలో ధ్రువపత్రాలను అందించారు.



సురక్ష.. పేదలు ఆనందం

- అపరిష్కృత సమస్యలు పరిష్కారం
- వివిధ ధ్రువపత్రాలు ఉచితంగా అందజేత
- లబ్ధిదారుల హర్షం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం అయ్యింది. అపరిష్కృత సమస్యలకు పరిష్కారం దొరికింది. సురక్ష పేదలకు శ్రీరామరక్షగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఉదతావారిపాలెంలో లబ్ధిదారుకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే(ఫైల్)

చిల్లకూరు: గూడూరు నియోజకవర్గంలో గత నెలలో 20 రోజులు పాటు ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వేల మంది లబ్ధిదారులు ఉచితంగా పలు రకాల సరిఫికెట్లు అందుకున్నారు. ఆస్తి పంపకాల విషయంలో తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రాలు లేక కొన్ని ఏళ్లపాటు కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయినవారికి కూడా ఈ కార్యక్రమం ఊరట కలిగించింది. అలాగే బిడ్డ పుట్టిన సమయంలో నమోదు చేయకుండా ఆధార్‌కార్డు తీయించుకోలేక, పాఠశాలలో చేర్పించలేక ఇబ్బంది పడుతున్న పలువురు తల్లిండ్రులకు ఊరట లభించింది. ఇలా 11 రకాల సేవలను ఉచితంగా ఇంటి ముగింటనే అందించడంతో ఎంతో మంది లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గూడూరు నియోజకవర్గంలోని గూడూరు మున్సిపాలిటీ, రూరల్ మండలం, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు, మండలాలల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 72,057 ధ్రువపత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

మండలం	సచివాలయ సంఖ్య	లబ్ధిదారులు
గూడూరు మున్సిపాలిటీ	30	19,045
గూడూరు రూరల్	10	6,395
చిల్లకూరు	17	10,975
కోట	16	10,536
వాకాడు	12	9,654
చిట్టమూరు	15	15,452

జగనన్న సురక్ష ఎంతగానో ఉపయోగపడింది

“ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష కార్య క్రమం పేదలకు ఎంతగానో ఉపయోగపడింది. అటు రైతులు, విద్యార్థులకు ఈ కార్యక్రమంలో అక్కడిక్కడే సమస్యలు పరిష్కరించి, పలు రకాల సర్టిఫికెట్లు అందజేయడం సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలతో కార్యాలయ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

– సురేంద్రరెడ్డి, మిట్టాత్మకూరు, గూడూరురూరల్



సకాలంతో పత్రాలు

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సకాలంలో మాకు ధ్రువపత్రాలు ఉచితంగా అందాయి. ఇటీవల మా పిల్లల ఉన్నత చదువులు చదువుకోవడానికి కులం, ఆదాయ సర్టిఫికెట్ల అవసరమొచ్చింది. వెంటనే మా వలంటీర్ సాయిప్రసన్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసి, సకాలంలో ఉచితంగా సర్టిఫికెట్లు అందజేయడం చాలా సంతోషంగా ఉంది.

–చేను వెంకటయ్య, వాకాడు



ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణతో నేదురుమల్లి భేటీ



యాచేంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేదురుమల్లి



నేదురుమల్లికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

వెంకటగిరిరూరల్: ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్రను శుక్రవారం రాజాప్యాలెస్‌లో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గడప గడపకు మన ప్రభుత్వం, అక్టోబర్ మొదటి వారంలో జరగనున్న పోలేరమ్మ జాతరపై చర్చించారు. అంతకుముందు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సచివాలయ సిబ్బంది, వలంటీర్లను ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణయాచేంద్రకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్‌లు శ్రీనివాసులురెడ్డి, విజయలక్ష్మి, వహీద, నేతలు టి వెంకటేశ్వర్లు, యస్థానీ, సిరాజ్, ఎం నరసింహులు పాల్గొన్నారు.

నేదురుమల్లితో బాలాయపల్లి నేతల భేటీ

వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని బాలాయపల్లి మండలానికి చెందిన పలువురు నేతలు కలిశారు. జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వీ కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో నేతలు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. బాలాయపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా పల్లంటి రాంబాబునాయుడికి బాధ్యతలు అప్పగించడంతో నేదురుమల్లికి కృతజ్ఞతలు తెలియజేశారు. నేతలు గోపీకృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి,గోపాల్‌నాయుడు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



జెండా ఆవిష్కరిస్తున్న కుమార్

రాపూరు: బ్యాంకింగ్ సర్వీసు లేని గ్రామంలో పోస్టాఫీసులను ఏర్పాటు చేస్తున్నట్లు గూడూరు పోస్టల్ సూపరింటెండెంట్ కుమార్ పేర్కొన్నారు. రాపూరు మండలం గరిమెనపెంట గ్రామంలో గురువారం బ్రాంచ్ పోస్టాఫీసు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సౌకర్యార్థం పోస్టల్ శాఖ అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పోస్టల్ ఖాతాలు ప్రారంభించి, బ్రాంచ్ పోస్టాఫీసు అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాపూరులో పోస్టల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ అప్పాజీతో జాతీయ జెండాను విక్రయాలను ప్రారంభించారు.

నాయుడుపేట అభివృద్ధే మా అజెండా

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీ అభివృద్ధే అజెండాగా చేసుకుని ముందుకు సాగుతున్నామని చైర్‌పర్సన్ కటకం దీపిక అన్నారు. పట్టణంలోని రజక కాలనీలో రూ.10 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు తోపాటు డ్రైనేజీ కాలువల నిర్మాణానికి గురువారం భూమిపూజ చేసి, ప్రారంభించారు. అంతకు ముందు చైర్‌పర్సన్, నేతలకు కౌన్సిలర్ చెందేటి విజయమ్మ శాలువలు కప్పి సత్కరించారు. వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బీ మల్లికార్జున రెడ్డి, కే జయరామయ్య, కే చెంచయ్య, సీ వెంకటేశ్వర్లు, డీ రవి, కే అశోక్‌కుమార్, ఏ బాబు, కే కళాచంద్ర, కణ్మణి పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో చెర్‌పర్సన్ కటకం దీపిక

జాతరపై సీఎం నిర్ణయం చిరస్మరణీయం

వెంకటగిరి: పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం వెంకటగిరి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ భానుప్రియ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, నెల్లూరు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్ పర్సన్ దొంతుశారద తెలిపారు. స్థానిక 8వ వార్డులోని పోలేరమ్మ ఆలయం వద్ద గురువారం ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు డీ రాధమ్మ, కౌన్సిలర్లు ఎంఏ నారాయణ, ఎస్ గోపాల కృష్ణ, ఎం జానకిరామయ్య, వహీద పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

చీటీల మోసంపై కేసు నమోదు

నాయుడుపేటటౌన్: మండలంలోని గొట్టిప్రాలుతోపాటు పలు ప్రాంతాలకు చెందిన వారి వద్ద నుంచి చీ టీల పేరుతో రూ.లక్షల వసూలు చేసి, మోసం చేసి నట్లు బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. గొట్టి ప్రాలులో నివాసమున్న ఎల్ రాజారెడ్డి, అతని భార్య సుప్రియ మరికొంత మంది కలసి పలు గ్రామాలకు చెందిన వారి వద్ద నుంచి చీటీలు వేస్తూ, అధిక వడ్డీ ఇస్తామని చెప్పి నమ్మించి, రూ.లక్షల్లో నగదు వసూలు చేశారు. అలాగే రాజారెడ్డికి మహిళలు బంగారు నగలు సైతం కుదువపెట్టి నగదు అప్పుగా ఇచ్చారు. రాజా రెడ్డి కుటుంబం గ్రామం వదిలి వెళ్లిపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై రా జారెడ్డితో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహరావు తెలిపారు.

ఒక్క మాత్రతో నులిమేద్దాం

వెంకటగిరిరూరల్: ఒక్క మాత్రతో నులిపురుగులను నివారిద్దామని వైద్యులు పల్లవి, శివకుమార్ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం బంగారుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని జంగాలపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ చేశారు. ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: మండలంలోని చిలమానుచేను, వజ్జవారిపాళెం, ఓజిలి, అత్తివరం ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలచేత నులిపురుగులు మాత్రలను వైద్యసిబ్బంది గురువారం మింగించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వి మోహన్‌రంగా, హిమజ, మాధవ్, హెల్త్‌ఎడ్యుకేటర్ సుభాషిణి, ఏఎన్ఎం సుకుమకుమారి పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఎంపీడీఓ అప్పాజీ, పీహెచ్‌సీ వైద్యాధికారి రాజకుమారి, ఎంఈఓ శ్రీనివాసులు, హెల్త్‌సూపర్‌వైజర్ లింగమూర్తి పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలోని పుల్లూరు, పెళ్లకూరు, తాళ్వాయిపాడు, చెంబేడు తదితర గ్రామాల్లో విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. ఎంఈఓ శంకరయ్య, హెచ్ఎం నాగభూషణం, కృష్ణమూర్తి, ఏఎన్ఎం ప్రణతి, కుమారి పాల్గొన్నారు.



వెంకటగిరిరూరల్: నులిపురుగుల నివారణ మాత్ర మింగిస్తున్న వైద్యులు పల్లవి, శివకుమార్

కోటలో..

కోట: చిట్టేడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో గురువారం నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. చిట్టేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శేషవర్ధన్, వెంకటరమణ, పెంచలయ్య పాల్గొన్నారు.

చివరి రోజు మూడు నామినేషన్లు





చిల్లకూరు: నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న అభ్యర్థి, వెంకటగిరిలో..

చిల్లకూరు: పంచాయతీరాజ్ ఎన్నికల నామినేషన్లు గురువారంతో ముగియనుండడంతో చివరి రోజున చేడిమాల వార్డు ఎన్నికకు మూడు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి గూడూరు భవానీ తెలిపారు. మండలంలోని చేడిమాల రెండోవార్డుకు ముగ్గురు అభ్యర్థులు నామినేసన్లు దాఖాలు చేశారు. గ్రామానికి చెందిన రాజనేని పిచ్చయ్యనాయుడు, వల్లూరు పెంచలయ్య తో కలసి మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

పాశెంకోటలో 4 నామినేషన్లు

వెంకటగిరిరూరల్: పాశెంకోట పంచాయతీ ఉప ఎన్నికలకు 4 నామినేషన్లు దాఖలయ్యాయి. యాకసిరి వేణుగోపాలరెడ్డి, యాకసిరి మౌనిక, గుండబోయిన సుగుణమ్మ, గుగ్గిళ్ల నాగరాజు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధి కారి జగదీష్‌బాబు, ఎంపీడీఓ విజయలక్ష్మికి అందజేశారు.

3 వార్డుకు నామినేషన్

నాయుడుపేట: మండలం గొట్టిప్రోలు పంచాయతీ మూడో వార్డుకు తాడిపర్తి రమణమ్మ నామినేషన్ దాఖలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎన్నికల అధికారి కె సుమన్‌కు రమణమ్మ తన నామినేషన్ పత్రాలను అందజేశారు.

మూడు పంచాయతీల్లో 8 నామినేషన్లు

రాపూరు: మండలంలోని బొజ్జనపల్లె, గోనుపల్లె, గిలకపాడు పంచాయతీల్లో 3 వార్డులకు గురువారం 8 నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. గిలకపాడు వార్డుకు 4, బొజ్జనపల్లె వార్డుకు 3, గోనుపల్లెకు ఒక నామినేషన్ వచ్చాయన్నారు.



నాయుడుపేటలో..

కొండాపురం ఏడో వార్డుకు..

వాకాడు: మండలం కొండాపురం పంచాయతీ ఏడో వార్డు ఎన్నికకు గురువారం పలువురు అభ్యర్థులు ఎంపీడీఓ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. వైఎస్సార్ సీపీ మద్దతుతో మల్లి గిరిజ, యనమల రమణమ్మ, టీడీపీ మద్దతుతో మల్లి పద్మమ్మ, చెమిర్తి సంధ్య నామినేషన్లు వేశారు.

రెండు వార్డులకు ఆరు నామినేషన్లు

కోట: కేసవరం, ఉత్తమనెల్లూరు పంచాయతీల్లో రెండు వార్డులకు ఆరు నామినేషన్లు వ చ్చినట్లు ఆర్వో వెంకయ్య తెలిపారు. కేసవరం ఐ దో వార్డుకు ఐదు నామినేషన్లు, ఉత్తమ నెల్లూరులో 3వ వార్డుకు ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు.

12 పంచాయతీల్లో 295 జగనన్న ఇళ్లు

కోట: మండలంలోని 12 పంచాయతీల్లో మొత్తం 295 జగనన్న ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నట్లు ఎంపీడీఓ భవానీ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అంజమ్మ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమంత్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రతి గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పిస్తామన్నారు. కోటమ్మగుడి కాలనీ, మైక్రోటవర్ కాలనీల్లో నీటి సమస్యను ప్రజలు తమ దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించామన్నారు. ఆర్అండ్‌బీ రోడ్లకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆర్అండ్‌బీ అధికారి కృష్ణయ్య వెల్లడించారు. కోట దళితవాడ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. కోటక్రాస్‌రోడ్డు నుంచి గాంధీబొమ్మ సెంటర్ మీదుగా కొక్కుపాడు రోడ్డు వరకు రోడ్డు విస్తరణ, మరమ్మత్తులకు రూ.3 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కోట పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో లోఓల్టేజీ సమస్య ఎక్కువగా ఉందని, దాన్ని పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యుడు మొబీన్‌బాష కోరారు. ఈ సమావేశంలో డీటీ మల్లికార్జునరావు, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, వైస్ ఎంపీపీ శేషయ్య, ఎంఈఓ మస్తానయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ భవాని

శ్మశానం కావాలని ఆందోళన

సూళ్లూరుపేట: శ్మశాన వసతి కల్పించాలని మన్నారుపోలూరు పెద్ద గిరిజనకాలనీ, చిన్న గిరిజన కాలనీ వాసులు స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ ఇప్పటికీ శ్మశానం లేక మృతదేహాలను పూడ్చాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ సమస్యకు తక్షణ పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మృతదేహాలను ఖననం చేస్తున్న స్థలం పట్టా అయితే ప్రభుత్వం తరుపు నుంచి కొనుగోలు చేసి, ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వ భూమి అయితే దాన్నే మీకు అధికారికంగా కేటాయిస్తామని వారికి హామీ ఇచ్చారు.



ఆందోళన చేస్తున్న మన్నారుపోలూరు పెద్దగిరిజనపాళెం గిరిజనులు

మొక్కలు విరివిగా పెంచాలి

వెంకటగిరి రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు మొక్కలను విధిగా నాటి, వాటి సంరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యాతలూరులో నాభూమి– నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో భూమి, వాతావరణం కాలుష్యాలకు గురవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య నివారణకు దోహదపడుతుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. అంతకుముందు నాభూమి– నాదేశంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీఓ దీప తదితరులు పాల్గొన్నారు.

కేవీకేలో..

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి గోవిందరాజులు ఆధ్వర్యంలో నా దేశం– నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు రాజీవన, విజయశ్రీ, నాగార్జునరెడ్డి, తిరుపాల్ పాల్గొన్నారు.

పలు పంచాయతీల్లో నాభూమి–నాదేశం

కలువాయి: మండలంలోని చినగోపవరం, చింతలాత్మకూరు, పల్లకొండ, కనుపూరుపల్లి, కేశమనేనిపల్లి, తెలుగురాయపురం పంచాయతీల్లో నాభూమి–నాదేశం కార్యక్రమం నిర్వహించారు. చినగోపవరం పంచాయతీలో స్వాతంత్ర్య సమరయోధుల పేర్లతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నా భూమి– నా దేశంతో దేశ భక్తి

చిల్లకూరు: నా భూమి– నా దేశం కార్యక్రమంతో ప్రజల్లో దేశభక్తి పెంపొందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య తెలిపారు. మండలంలోని కడివేడులో నా మట్టి– నాదేశం కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు అప్పగించారు. అనంతరం స్వాతంత్ర్య వచ్చిన నాటికి పుట్టిన వృద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మలాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు డీ శైలజ, సర్పంచ్‌లు కే వెంకటమ్మ, సీ నారాయణ, ఉపసర్పంచ్ మధురెడ్డి పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: నా దేశం–నా భూమి కార్యక్రమాన్ని గురువారం వాకాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కే దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ గోపీనాథ్, డీఎల్పీఓ వాణిరెడ్డి పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ తనూజారెడ్డి, అధికారులు



వాకాడులో..



చిల్లకూరు: కడివేడులో..



వెంకటగిరి కేవీకేలో మొక్క నాటుతున్న ప్రధాన శాస్త్రవేత్త గోవిందరాజులు, శాస్త్రవేత్తలు